# ఉద్యోగపుబుద్ధి

"ఉప్పు, గంజా, కల్లు, సారా, నల్లమందు" శాఖలో ఇన్‌స్పెక్టరు పదవికి వచ్చేసరికి మంచిజీతం ఇస్తారు. పెద్దఆఫీ సొకటి అతనిచేతిక్రింద పనిచేస్తూవుంటుంది. శుభ్రమైన బంగాళాభవనం అతని కమారు. మోటారుకారు, పెట్రోమాక్సుదీపం కలిగివుండే దర్జా అలవడుతుంది. అతగాడి యిల్లాలు పడక్కుర్చీలో వ్రాలి "లండనుటైమ్సు" వో, లేకపోతే "ఇలస్ట్రేటెడ్ టైమ్సు" వో, తెనుగు వారైయినా 'భారతి' వో, 'గృహలక్ష్మి'వో పుటలు తిరగేస్తూవుండే నవనాగరీకంలో పడుతుంది. పిల్లలు త్రోపుడు బళ్లల్లోనూ, త్రయచక్రశకటాలమీదనూ నవుకర్లు త్రిప్పుతూవుంటే నవ్వుతూవుంటారు. ఎప్పుడూ ఏడువరు. వంటమనిషి వంట చేస్తూంటే, తోటమాలి మొక్కలకు నీళ్లు పోస్తూంటే అరక్రీగంట మెల్లో హారాలు సవరించుకుంటూ వుంటారు ఎదిగిన కూతుండ్రు, కోడండ్రు. ఆ శాఖలో ప్రతి ఇన్‌స్పెక్టరుభోగం అలావుండేనా అంటే నే పూచీపడలేనుగాని వరదరాజులు అనే ఆయన అలావుంటాడని మాత్రం ఘంటాపథంగా చెప్పగలను.

వరదరాజు లోనాటిసాయంకాలం తన బంగాళావీథివైపువసారాలో నిలబడి ఎక్కడెక్కడ తాను పట్టుకున్న అబ్కారీకేసులు మనస్సుకు తట్టుతూవుంటే కూడకట్టుకుంటూ ఏకేసు ముఖ్యంగా పట్టివ్వడంవల్ల తనకు ఇన్‌స్పెక్టరీ అయిందో దాన్ని జ్ఞాయించుకొంటూ, ఎత్తియున్న చూపుతడికరయుక్కత్రాళ్లల్లో ఓత్రాడు మెలి వేస్తున్నా దూజికి— ఆతనిభార్య కౌముది వెనకాల కొకచిత్రపటసమేతమైన వారపత్రికతీసి కొనివచ్చి పుటవిప్పి "వీరెవరండీ?" అని అడిగింది "వారు దెయిర్ ఎక్సలెన్సీలు వైస్‌రాయిదంపతులు" అన్నాడు వరదరాజులు. "వైస్‌రాయిదంపతులు అనగా వైస్రాయియుద్యోగము భార్యకూ, భర్తకూ కూడానా!" అంది భార్య. "కాదు, భర్తకేను" అన్నాడు. "అలా భర్త కుద్యోగంఅయితే భార్యనుగూడా ఆ యుద్యోగపు బిరుదుపెట్టి తక్కిన వాళ్లనుగూడా పిలువకూడదూ?" అని అడిగింది "అంటే నాయుద్యోగప్పేరు నీక్కూడా ఎందుకుండకూడదూ అనా నీసంశయం?" అని అడిగేడు. "గ్రహించారే?" అంది కౌముది. "అది బహు చిక్కుప్రశ్న. కాని నీవడిగిన తరువాత నాక్కూడా ఆలోచన దానిమీదికే పోతూవుంది" అన్నాడు మగడు. అందుమీద అదివఱకున్న చనువుకంటె మఱింత చనువుగా ఆతని బుజంపైని అందీఅందని అందంగా చేయివైచి కౌముది అంది "భర్తను భార్య సహచారిణి అంటారు, భార్యాభర్తల కిద్దఱకు వ్యత్యాసములేదంటారు. ఆదిదంపతుల్ది అర్ధనారీశ్వరస్వరూప మంటారు. అట్టి సంగతిలో నన్నెప్పుడూ నాకు వదిలేసి మీరేదో కాగితాల్లో మునిగివుండి, ఫైల్సు క్రిక్కిరిసినట్లుంటే, పేడ్సు పెద్దపర్వతాల్లాగు మోజాబల్లమీద లేచివుంటే, ఊపిరి పీల్చుకోడానికన్నా ఎడాసందులేకుండా ఎక్కిన మోటారెక్కకుండా ఉక్కిటిబిక్కిటై పోతుంటారు. నాకం బాగులేదీమగవాళ్ల సందర్భం" అంది కౌముది. దానిమీద వరదరాజులు నవ్వుతూ అంటాడు: "నేను ఉప్పుశాఖలో ఇన్‌స్పెక్టర్ని అంటే నాకు నెలకో ౫, ౬ వందలు ఇస్తున్నారు జీతం సర్కారువారు నిన్నూ, నన్నూ కలిపి ఇన్‌స్పెక్టరుదంపతులన్నా అంతే జీతం మనకి. నీకేమో నా కిస్తూవున్నట్లుగానే నెలకు ౫౦౦, ౬౦౦ జీతం ఇస్తారు అని అనుకుంటున్నావేమో! ఇవ్వరు అటువంటి నామమాత్రావశిష్టమైన పేరు ఎందుకూ నీబోటి అచ్చపువెన్నెలకు అని యిప్పించలేదు. కాని నిజంగా కావాలీఅంటే అనిపించియుందు నీపాటికి నిన్ను 'ఎక్సైజు ఇన్‌స్పెక్టరెస్' అని, తిరగించియుందు నూరూరా, అడివి అడివీ" అని అన్నాడు.

కౌముది తన చేతిలో వున్నపత్రిక ప్రక్కనున్న ఒక ఎత్తుముక్కాలిపీటమీద పడేసింది. పడేసి వసా

రా స్తంభాన్ని తన రెండుచేతులూ ఎత్తి వేళ్లతో తాళంవేస్తూ 'నామమాత్రావశిష్ట మేమిటి? మగనితో సమానంగా వుంటూంటే!' అంది. 'సమానం అంటే ఆపేరుతో నా అంత ఎత్తు అయిపోతావా ఏమిటి? నా అంత బలం నీకొచ్చి వేస్తుందా ఏమిటి? నా అంత జబర దస్తీ నీకలవడి పోతుందా ఏమిటి?'' అన్నాడు పెనిమిటి.

కౌముది ఆప్రశ్నలకు 'అవునూ', 'కాదూ' అన కుండానే విరవిజ్జంటూ ఒక మోటారుబండివచ్చి ఆ వరండా ఆవల ఆగింది గబుక్కున. ''రా, అయితే నాతో రా, నే'' నన్నాడు వరదరాజులు. వరదరాజులు, కౌముది వెంటనే మోటారుకారు ఎక్కినారు. వారి గమ్య స్థానమేదో ఆచోకీమీద గాని తెలియదు

వరదరాజులుయొక్క అధికారంక్రింద రఘునాథ పురం అనే ఒకానొకపల్లెటూరును చుట్టివుండేగీతతాళ్లు గీతయీతలు వున్నాయి వేలకువేలు. ఆయూరుకు చేరి రోడ్డు వున్నది కాని, ఆ తాడిచెట్లకు, ఈతచెట్లకు చేరి రోడ్డులేదు. ఆ చెట్లల్లోకి వెళ్లాలీ అంటే రోడ్డుమీద బండాపి, ఊళ్లోంచి అడ్డపడిపోవాలి

ఆతాళ్లగుంపులోనే, ఆ యీతలమూతలోనే గమ ళ్లకులస్థులు కొందఱు గుడిసెలు వేసికొని ఆ చెట్లు గీసుకొంటూ కాలం గడుపుతారు. వారిలో ఒకడు పోతిగాడు అనేవాడు 'ఓరేవ పోతిగా! ఎక్కడను న్నావురా'' అంటే ''పోత్తాడి కల్లుగీస్తున్నా, బాబూ! నైని'' అనే ఎప్పుడూ జవాబుచెపుతూ వుంటేటంత విరివిగా తాళ్ళు ఇజారాను పుచ్చుకొని గీసుకొంటూం ంాడు వాని భార్య 'చెల్లాయి' అనేది కట్టుకునే చీర ఆడకట్టు చీరైనా దాన్ని వెనక్కి విరిచి కట్టి ఆకు జోళ్ళు తొడుక్కుని రెండు ఈడిముంతలు ఆ మాత్రానివి తేలిగ్గా కావిడేసుకుని, మొగాడితో సమానం గా మోసుకెడుతూవుంటుంది, కల్లుదుకాణం దగ్గరకు, అక్కడకు, ఇక్కడకు, ఎక్కడకు తనమగడు తీసుకుని వెళ్లమంటే అక్కడకు. వాళ్లను ఓపాళంగా చూడ్డం అరుదు. వాళ్లకూ, బాహ్యప్రపంచానికీ దూరం మైళ్లల్లోను, ఫర్లాంగుల్లోను విశేషంలేక పోయినా, అడ్డున్నచెట్లచేపల వరుసలవే తిరిగిన వంకర టింకర పుంతల్నిబట్టి చూస్తే మాపుల కెవరికీ దొఱకరన్నంత దవ్వై వుంటారు.

వరదరాజులు ఆనాఁడు తన భార్యను ఆ చెట్ల జేబులోనికి గొంపోయి తానుచేసే యుద్యోగసంబంధమైన చర్య చూపిద్దామని తలపోసి, ఆమెను మోటారు ఎక్కించి కొన్నట్టు కనబడుతుంది. ఏమా అంటే మోటారుకారు ఎన్నగా రోడ్డమ్మటేవచ్చి రఘునాథ పురం గ్రామకచ్చేరివద్ద ఆగిపోయింది అక్కడవారిద్దరూ దిగిపోయినారు. కూడా మునసబూ, హెళ్లూ రాఁబోతే ఎవర్నీ రావద్దన్నాడు వరదరాజులు. షికారుగా వెడుతూన్నామన్నాడు వూళ్లోవాళ్లతోటి

ఎక్కడికెడుతున్నా, ఏమన్నా, పల్లెటూరి మనుష్యులు పట్నవాసపువాళ్లను విడిచిపెట్టరు. వాళ్ళవైపు ఎగాదిగా చూస్తూనే వుంటారు. వారి కట్టూబొట్టూ గమనిస్తూ విస్తుపోతారు ఇల్లాండ్రు కొందఱు గుమ్మాలంట కౌముది తొడిగిన జోడుత్రాడు, కౌముది కట్టిన కోకఅంచు, కౌముది తొడిగిన రైకమీది పువ్వు తప్పకుండా చూచి గుర్తించి అనుకొన్నారు "ఎవరో గొప్ప యుద్యోగస్థుల పెళ్లాం'' అని కొందఱు కొందఱు మగవాళ్లు తమ ముఖ్యోద్దేశ్యము ఆబిడ నడకచూదామని అయియున్నా, అది రెండో యుద్దేశ్యంగా కనబడేటట్టు మార్చివేసికొని, అతి వినయంగా బుజ్జగించుకొని, వరదరాజులుతో మాట్లాడుతూ చూపులుమాత్రం కౌముదియొక్క పెట్టిన అడుగుల చిహ్నాలంటే సురిగిపొయ్యేటట్టు విఱిగిపడిపొయ్యేరు

కౌముది తన్నితెరులు చూచింది, తన్నితరులు గమనించేది ఏదీ యెఱుగదు ''ఆమె కొనపడక, ఆచీరకట్టు, నిత్తైమూ పరిపాటే

ఆమె నాపల్లెటూరులో నాకర్షించిన సంగతులువేఱు. అట్టి సంగతులున్న స్థలాలు రెండుమూడున్నాయి.

ఒకటి ఒకతెలకులగానుగ. అక్కడ తేసీలతె నొకఁడు గానుగెద్దు నదలకిస్తూ, గానుగాడుతున్నాడు. ప్రక్కనే అరుగుమీద కూర్చుని అతనిభార్య నూనె, తెలకపిండి వచ్చేపొయ్యేవాళ్ల కమ్ముతూంది. వారి

ద్దఱూ ఏమౌతారని అడిగింది కౌముది వరదరాజుల్ని; మనమిద్దరం ఏమౌతామో వారిద్దరూ అంతేనన్నాడు.

మఱొకచోట ఒక దేవాంగులపడుచు కబగబా పంటెకఱ్ఱ తనచేతులసందునే తిరిగిపోతూంటే, నూ లోమూలనుండి రోమామూలకు నడుస్తూ చుట్టుకొస్తూంది వాకిట్లో చెట్లక్రింద. లోపల చిన్న దిడ్డిగంత కెదురుగా కూర్చుని ఓ మగవాడు తడతడామని వినబడేటట్టు కండె విసరుకొంటూ బట్టనేస్తున్నాడు. "ఈ పడుచు, ఆమగవాడు అంతేనా?" అంది కౌముది. అవును అన్నాడు వరదరాజులు.

వేఱొకచోట ఓమాలవాఁడు, నూర్చినకళ్ళంలోని ధాన్యబ్బస్తాలు ఒకటొకటిగా తన బుజంమీదికి ఎత్తుకొని ఒక పుంతే పోయి తనయింటియెదుట కట్టుకున్న పురిలో పోసికొని వస్తూవుంటే మాలెత ఓర్తు చేతితో కళ్ళంలోని గింజలు కూర్చుని తుడుస్తూంది. "వాళ్లిద్దరూ మగడూ పెళ్లాలేనా?" అంది కౌముది. "అవును" అన్నాడు వరదరాజులు. "ఒక్క సర్కారుద్యోగంచేసేవాళ్ళవిషయం తప్ప తక్కిన వాళ్ళందఱి విషయం లోకంలో పరికిస్తే మగడూ పెళ్లాలు కలిసి యొకేవృత్తి నిర్వహించుకుంటూ యేవేళా యొండొరులమీద ప్రేమమయమైనచూపులు బఱపుకొంటూ వుండడానికి అవకాశంవుంటుందనుకుంటాం?" అంది కౌముది. "అది చర్చనీయాంశము. సర్కారుద్యోగంలోవుంటే మాత్రం నేనూ, నువ్వూ కలిసి షికారు వెళ్ళేటప్పుడూ, కలిసి భోజనంచేసేటప్పుడూ, కలిసి పుస్తకాలు చదువుకొనేటప్పుడూ పరస్పరమూ ప్రేమపూరితమైన చూపులు చూచుకోవడంలే?" అన్నాడు వరదరాజులు నఖశిఖపర్యంతం ఓమాటావెను చూచి చిరునవ్వునవ్వుతూ.

ఈ కొసమాటలకు వచ్చేసరికి గ్రామస్థులు ఎవరంతటవారు వెనక్కి తగ్గిపోయినారు. ఊరుదాటి తాట్లు, ఈతలు వున్నాయన్న చెట్లముసుగులోనికి జొఱబడ్డారు వారిరువురున్నూ.

కౌముది: అన్నది "మీరు వాక్రుచ్చింది నిజమే. కాని మీయొక్క జీవితంలో నాకు తెలియనటువంటి, నాకర్థంకానటువంటి ఒకానొకభాగం వుంటుందంటూరా లేదా? అట్టి దెన్నడూ ఉండబోదదు, భార్యాభర్తల యిరువురి మధ్యను." ఇట్లు అని యింకా దాన్ని పొడిగించింది భర్త పూర్తిగా గ్రహించిన ట్లగపడకపోతే "అంటే మీకర్థమైందో లేదో? ఇప్పుడు చూచిన మాలెత, మాలవాడూ ఇద్దఱూ వున్నారనుకోండి. ఆమాలవాడు చేసే సేద్యమంతటి రహస్యం ఆమాలెతకు తెలుసునంటారా లేదా?" అని అడిగింది. వరదరాజులు దానికి బదులాడతాడు "వాని కంటె దానికే యింకాఎక్కువ తెలుసునని నా యూహ. అదే ఊడుపూడ్చినా, కోతకోసినా." అని. "అలాగే అంటారా మనంచూచిన తక్కిన దంపతులవిషయమై కూడాను?" అంది తటిమి తటిమి కౌముది. వరదరాజులుకు ఒప్పుకొనక తప్పిందికాదు. ఏమంటే నిజం కౌముది అన్నమాట. మువ్మాటికీ నిజం. నిజం వొప్పుకోక యెవ్వరికీ తీఱదు

పైని ప్రతిపాదించిన తత్వానికి నాయకీనాయకులిరువురును వచ్చేసరికి వారినడక ఎక్కడసాగుతూందో నాతోపాటు చదువరులుకూడా యూహిస్తున్నారనుకుంటాను.

పోతరాజు ఒక పొత్తాడి అప్పుడే గీసికొని తన కత్తి పొదిలోకిదూర్చి బల్లమ్మ్లటే క్రిందికి దిగుతూ వున్నాడు. దూరంగా వానిభార్య చెల్లాలు ఎవడికో చెట్లజీబులో ఈడిముంతొంచి కల్లోస్తూంది

ఆచెట్టుదగ్గ ఆగినాడు వరదరాజులు. పోతిగాడు చెట్టుదిగి "బాబుల్కి దణ్ణాలు" అన్నాడు. వరదరాజులు వెంటనే "నీపే రేమర"న్నాడు. "నాపేరు పోతిగాడు" అన్నాడు. "అదెవరు?" అని అడిగేడు చెల్లాల్ను దూరంగాజూపి వరదరాజులు. "నా పెళ్లాం, చెల్లాలు" అన్నాడు పోతిగాడు. అప్పటికప్పుడే చెల్లాలుపోసిన కల్లు త్రాగేసేసి కండువా వొంగించాశేసుకొని ఆచెట్లల్లోనే మాయమై పోయినాడు త్రాగుబోతు.

"ఒరేవు ఇలారా!" అని పోతిగాడు చెల్లాల్ని కూకేసేడు. అప్పటి కప్పుడే వరదరాజు తన దినచర్య

పుస్తకం ౧౦౧-వ పుటలో పాళ్ళ్వట్టి పేర్లు వ్రాసుకొన్నాడు. పోతిగాడు "ఏమండీ బాబూ! మా పేర్లు వ్రాసికొన్నారా యేటండీ? బాబూ! అదేం లేటుగా ఉండీ, బాబూ! నేరం ఎఱుగనండీ, బాబూ! మట్టో రెవరూ లేందేనరబీ, బాబూ! దొంగచాటుగా కల్లో యడానికి. ఈ పేట్టుకొంబ రద్దెట్టండీ బాబూ!" అన్నాడు. "ఎక్కడికి పోతే పోనీతే, పోండి" అని వరదరాజులు ముందుకు పదిగజాలు నడిచి "కౌముదీ! రా, నడువలేకుండా ఉన్నావా యేమిటి?" అన్నాడు. — భార్యను పేరుపెట్టి పిలవడంలో ఓ అందంఉందని వరదరాజులి నమ్మకం. పెళ్ళప్పుడు పేరుచెప్పితే తప్పు లేదు కాని తరువాతఅంటే తప్పా? అని అతగాని వాదం.— కౌముది "లేదు, లేదు. నాకా కాళ్ళు నొప్పులు?-ఉండండి. ఏమిటి వ్రాసినా రిప్పుడు?" అంది. "నీకెందుకది? అది నాయుద్యోగసంబంధమైనపని" అన్నాడు వరదరాజులు దర్జాగా. అప్పటికి వారి నింకా దరిసిదరిసి చెల్లాలుకూడా వస్తూంది. కౌముది అంది "ఇదేదో ఈ చెల్లాలు చెప్పికోబోతూంది, వినండి." అంది. "ఇక వినడం కుదరదు—వ్రాశేశాను. రా! చీకటి పడిపోతూంది: అపుంతే రోడ్డుకు త్వరగా జేరుకోవాలి, రా" అన్నాడు, కౌముదిని చెయ్యిచ్చుకొని. 'ఏది? ఏం వ్రాసినారో చూస్తాను" అని అడిగింది కౌముది. వరదరాజులు తనచిన దరఖాస్తుపుస్తకం ఆమెచేతిలో పెట్టి "౧౦౧-వ పుటలో వ్రాశాను చూడు." అన్నాడు. కౌముది ఆపుటతీసి పుస్తకునచింపి "మీరు వ్రాస్తే, నేను చింపేశాను." అంది పక్కున నవ్వుతూ.

వరదరాజులు నిశ్చాంతపోయినాడు. అతగాడి కోపం వచ్చేసింది: "నీకు బుద్ధిలే. నీకు పనుల్లా? నీకు జ్ఞానంలే. నీవు అన్నంతింటున్నావా! గడ్డి తింటున్నావా? ఇది సర్కారుద్యోగం అనుకొన్నావా పచ్చీసాట అనుకున్నావా? ఇది వాల్యుబిల్ డాక్యుమెంటు అనుకొన్నావా? లేకపోతే నాల్గుసికానే తాటాకు అనుకున్నావా? ఈ పుస్తకం పేజీలవారీ నుండే పుస్తక మనుకున్నావా? చాకలిపద్దు అనుకున్నావా? భార్యావిఅయితే భార్యాలాగుండాలిగాని, దౌర్భాగ్యురాలా! ధ్వంసంచేయడమా? రికార్డు తగలెయ్యడమా? కోరివెట్టి తలగొక్కున్నట్టయింది నీచేతిలో పుస్తక మియ్యడం—" అని కొట్టినంత పని చేసేడు. పోతిగాడు వెంటనే అడ్డుపడి "బాబులు శాంతించండి. అమ్మగారిమీద కోపకలెయ్యకండి. అమ్మగారూ! ఏడవకూకండి. ఇదేంపాపం" అని—జరిగింది తా చదువుకానివాడైనాగాని గ్రహించుకొని "మీకాగితం చిరిగిపోయినా నా నేరం నేను వొప్పుకొంటాను లేండి. మీకేసు మీరు పెట్టుకోండి" అన్నాడు పోతిగాడు.

ఆమాటకు వరదరాజులు సిగ్గుపడిపోయి తన కంత దురాగ్రహం కూడదనుకొని పశ్చాత్తాపపడుతూ కౌముదిని కళ్ళుతుడిచి - అప్పటికప్పుడే వెక్కివెక్కి మంటూంది ఆబిడ ప్రక్కలెగిరేటట్టు - "నాముఖ్యమైన పుస్తకంలోని ముఖ్యమైన కాగితం ఆలాఎందుకు చింపేశావు? ఇప్పుడు నావుద్యోగానికి భంగంవస్తుందే? నాకు వచ్చే ప్రొమోషన్ పోతుందే. నన్ను ఇన్‌స్పెక్టరు పదవినుంచి తొలగించేస్తే?—ఈ కేసులు ఇన్నిపట్టుకుంటే ఇంత ఎక్కువజీతం, ఇంత అభివృద్ధి అని ప్రభుత్వంవారి ప్రకటనము గదా? ఏమీ గమనించినావు కావు," అన్నాడు.

కౌముది మాట్లాడలేదు. నాటిసాయంకాల మెవరి కేమైందో తాను మోటారెక్కేవేళకు అనే ఆలోచనలో పడిపోయింది బహుశా.

వరదరాజులు—"ఛీ! పాడువుద్యోగం. ఇంత కోపం, ఇంత అశాంతి ఈవుద్యోగంవల్లను కలిగిన"దని—ఎప్పుడు భార్యను పల్లెత్తుమాటని యెఱుగనివాడు అవడంచేత మిక్కిలి నొచ్చుకున్నవాడై ముందుకు సాగిపోతున్నాడు: కౌముదిని పిలవడం, కూడా కొనిపోవడం ఆ జిజ్ఞాసలో మఱచిపోయినాడు. కౌముది ఆగి చెల్లాలుకేసి చూసింది.

చెల్లాలుఅంది "అమ్మగారూ! అయ్యగారు వెళ్ళుచున్నారు. ముందు మఱీ చెట్లగుయ్యారం. కూడా నడవండి" అంది. కౌముది "ఏమిటి నన్నిక్కడ దిగబెట్టిపోతారా ఏమిటి?" అని బొరుమంది. వరదరాజులు వెనక్కువచ్చినాడు: కౌముది ఊఁఅడిల్లి "ఈ గమళ్ళ

దంపతులు వారలన్యోన్యం ఒకరుచేసిన మోసమును వొకరు తోడ్పాటు అవుతూ చెట్లగుంపుల్లో మాయ మర్మంలేని నవ్వులు నవ్వుకుంటూంటే వారిమీద మీరు నేరం మోపడమా అని నేను చింపేశేసేగాని కాగితం, మిమ్మల్ని ఉద్యోగంలోంచి తొలగించివేసే ట్టు చేద్దామని నాయూహ టండీ ?" అని అంది. వరదరాజు లామెచేయి పట్టుకుని "మిక్కిలి దురదృష్ట దినము. నీవూ, నేనూ కలిసి యుద్యోగం చేయడమంటే యీలాగే వుంటుంది అనుకుంటాను నేను కేసుపెడితే నీవు తీసేస్తూవుంటావనుకుంటాను. ఎదీ నవ్వు !" అని కూడా వదులొదులు కౌగిలింతలు పడక యొయ్యారంలో పడేటట్టు తన తట్టుకు తీసికొంటూ ఎప్పటి కౌముదిని చేసివేశినాడు. చెట్లల్లో నిష్క్రమించేరు ఇద్దఱున్నూ, "దణ్ణాలు, దణ్ణాలు బాబుగార్కి, అమ్మ గార్కి" అని పోతిగాడు చెల్లాలు అంటూంటే. కొంతసేపటికి రోడ్డుమీద మోటారు బంయిమన్నట్లు వినబడింది చెట్లగాలిసె గమళ్ళజంపతులుకి.

"పోయే" రన్నాడు పోతిగాడు. "అమ్మగార్కి తనిఖీహోదా వస్తే మనమీద కేసులుండవు." అంది చెల్లాలు. "అప్పుడు ఆవిడా సింపెయదే. వ్రాసికొని దాసుకొంటుంది. ఆధికారావే అది." అన్నాడు పోతిగాడు.

సీకటి—:

కవికొండల వేంకటరావు

## జీవితకథ

చేతమనసున గోర్కెల లీల చిన్ని
యలలతో బారు సెలయేటిజలములందు,
పడవలను వీడి యాచెంత పరుగులిడుచు,
బర్వచేసితి మానందపరిమళముల !

చల్లగాలులతోడ సంచారములను
సలుపు మనచిన్నిపాదాలసడులు వినియు
పరిచయజ్ఞానముంటచే పరచకుండు
ఖగకులంబులె మోదంబు కలుగచేసె !

పెద్దవారలు పలుకగా విన్నయట్టి
మాటలాడుచు, హాయిగా పాటలెన్నొ
పాడుకొంచును బ్రతుకాట లాడినాము
బాల్యకాలాన ననుకూలవర్తనముల !

నూత్నయౌవనరాగంబు తోరమౌచు
హృదయముల బొంగి పొరలాడమృదులమైన
ప్రేమచే స్నేహపున్‌జ్యోతి వెల్గులీన
ధరణిగల సౌఖ్యసుధనెల్ల త్రాగినాము !

వలపు లుప్పొంగ చేయు తుపానువయసు
తీరినంతనె కన్నులు తెలివితేర
నెమ్మది విహారముల జేసి నేర్చినాము
నిమ్నలాంబరవిజ్ఞానమర్మ మెల్ల !

చూచుకొలదిని విహ్వలం బేచుచుండ,
అమలమౌ ప్రేమ శరణాలయంబు కాగ,
కాంచినారము చింతాముఖంబుతోడ
మానవతుపారవారంబు మాయమాట !

క్రొత్తలోకాలతీరాలు కొనలుచూప
ఆశలెడలు చింతామూలమైన జరను
పాలుగొనకుండనే సఖి ! పండుచున్న
లలితమౌ జీవితఫలమ్ము రాల్చినావె !

చలువలను జల్లుచుండు వెన్నెలలలోన
జందురుని చూచు చానందస్వప్నజలధి
తెలివితప్పగ రోమదీధితుల నినుడు
లేపినట్లయ్యె జీవంపులీల సఖియ !

కనికరము లేని లోకంపుగాలినోక
వలపువాహిని గడ్డమై నిలచిపోయె !
ప్రణయపున్నంట హృదయానరగులజేయు
అగ్నిహోత్రము ! చల్లారియారినావె !

[illegible]